
ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం 9 జనవరి 2026 www.prajaswaramdailly.com 4 PM

# మెమో ఇచ్చేఅధికారికి నిబంధనలు తెలియవా?


**తెలంగాణ హైకోర్టు ఆగ్రహం**

హైదరాబాద్: టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారని తెలంగాణ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని జీపీని ప్రశ్నించింది.



సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# 12లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే




మచిలీపట్నం పోర్టు నుంచి... భారత్ ఫ్యూచర్ సిటీకి..

కేంద్రం అనుమతులు అడిగాం

నేను నీళ్లే కోరుకుంటా

నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి ఆలోచన కాంగ్రెస్కు లేదు

పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోను

దేశంలో పోర్టు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ

సీఎం రేవంత్ రెడ్డి

**ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండని ఏపీ సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి**

హైదరాబాద్, ప్రజాస్వరం

తెలుగు రాష్ట్రాల నీటి వివాదాలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయితీ కావాలా? నీళ్లు కావాలా? అని అడిగితే నేను నీళ్లే కావాలని కోరుకుంటా అని అన్నారు. వివాదం కావాలా? పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారం కావాలని కోరుకుంటా అని చెప్పారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ధి పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా నని తెలిపారు. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టుల అనుమతులకు అడంకులు పెట్టకండి అని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. ఇరుగు పొరుగు రాష్ట్రాల మధ్య ఇచ్చి పుచ్చుకునే ధోరణి ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పక్క రాష్ట్రాలతో వివాదాలు కోరుకోవడం లేదన్నారు. దేశంలో పోర్టు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. పోర్టు కనెక్టివిటీ ఉంటేనే మానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు వస్తాయన్నారు. అందుకే మచిలీపట్నం పోర్టు నుంచి భారత్ ఫ్యూచర్ సిటీకి 12 లైన్ల ఎక్స్ ప్రెస్ హైవేకి కేంద్రం అనుమతులు అడిగాం అని అన్నారు. ఇలాంటి అభివృద్ధి జరగాలంటే పక్క రాష్ట్రంతో సయోధ్య, సహకారం ఉండాలని తెలిపారు. అమరావతి అభివృద్ధి చెందాలంటే హైదరాబాద్ సహకారం కూడా అవసరం అని అన్నారు.



# కిష్టారెడ్డిపేట్‌ను జిహెచ్ఎంసి డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

**మంత్రి కి అఖిలపక్ష నాయకుల వినతి**

**అమీన్ పూర్, జనవరి 09 (ప్రజా స్వరం)**

పటాన్ చెరువు నియోజకవర్గంలోని అమీన్పూర్ మండల పరిధిలో ఉన్న ఎనిమిది గ్రామపంచాయతీలను కలుపుతూ కిష్టారెడ్డిపేట్‌ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం స్వీకరించిన మంత్రి సానుకూలంగా స్పందించారు. కిష్టారెడ్డిపేట్ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా కచ్చితంగా కృష్ణారెడ్డిపేట్ జీహెచ్ఎంసి డివిజన్‌గా ఏర్పాటు చేసే దిశలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కుర్ర సత్యనారాయణ, అమీన్పూర్ మండల అఖిలపక్ష నాయకులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతా స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

**తూప్రాన్ జనవరి 9 (ప్రజాస్వరం) పూర్ణ రాజ్ గౌడ్ ప్రతినిధి**

తూప్రాన్ లోని గీతా స్కూల్లో సంక్రాత్రి పండుగా వేడుకలు విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు వేకువ ఝామునే అరుణారుణ కాంతులతో మెరిసిపోతున్న ఆకాశం తన వెచ్చని కిరణాలతో భూమిని ప్రసరించి సంక్రాంతి వేడుకలకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ....రంగుల రంగవల్లులు పలు రంగుల్లో మెరిసి పోతుండగా...హరిదాసులు,బుడబుక్కల వాళ్ళు,సాంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థుల నృత్యాలు వెరసి గీతా స్కూల్ ప్రాంగణం సంక్రాంతి సందళ్లతో అలరించింది.ముఖ్యంగా గోదాదేవి రంగనాయకుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు.చిన్నారులకు భోగిపళ్లు పోసే కార్యక్రమంలో పాల్గొన్న చైర్ పర్సన్ ఉష విద్యార్థులకు తలంబ్రాలు పోసి ఆశీర్వదించారు.గోదాదేవి,రంగనాయకుల కల్యాణ ఘట్టం ఆకర్షణీయంగా నిలిచింది.పండుగ సంస్కృతి సంప్రదాయాలను ఉపాధ్యాయురాలు రమాదేవి వివరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామాంజనేయులు మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ తెలుగు లోగిళ్లలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు భరత్, మౌనిక, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# ముప్పిరెడ్డిపల్లి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**మనోహరాబాద్ (ప్రజాస్వరం) :**
మనోహరబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు నాగిరెడ్డి తోటి ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఫుడ్ ఫెస్టివల్ నివేదించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి కందల రాజనర్సింహ ఉప సర్పంచి రామ్ రెడ్డి పాలకవర్గ సభ్యులు సాదు సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులు చేసిన రకరకాల ఆహారాలను తిని వారిని అభినందించారు.

# స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా ర్యాలీ



**తూప్రాన్ జనవరి 9 (ప్రజాస్వరం)**

పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి తూప్రాన్ పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులచే స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం ర్యాలీ నిర్వహించారు అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర కేలో భారత్ కో కన్వీనర్ బండారి ప్రశాంత్ మాట్లాడుతూ భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి ఎన్నో ఉపన్యాసాలు చేశాడు. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ప్రతి ఒక్క విద్యార్థి మహనీయుని బాటలో నడవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్ లోకేష్ మణిదీప్ అభిషేక్ హర్షవరన్ మనుతేజ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు




# స్థానిక ప్రగతి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

**ఆదిలాబాద్ జిల్లా జనవరి 09 (ప్రజాస్వరం):-**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రగతి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు వంటకాలు ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతియేటా విభిన్న కార్యక్రమాలతో విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో భాగంగా ఈ సంవత్సరం ఫుడ్ ఫెస్టివల్‌ను చిన్నారులు నోరూరించే రుచులతో వంటలు చేశారు. తల్లిదండ్రుల సహకారంతో చేసిన ఈ వంటకాలను దాదాపు వంద రకాల పిండివంటలు స్కూల్‌లో ప్రదర్శించగా.టీచర్లు వారిని అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆహారపు అలవాట్లు, ఆరోగ్య సూత్రాలను తెలియజేసేందుకు ఈ ఫెస్ట్ దోహదపడిరదని స్కూల్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ తెలిపారు. ముఖ్య అతిథిగా ఇచ్చోడా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జెలై జకు ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి,మాజీ ఎంపిపి నిమ్మల ప్రితం రెడ్డి మాజీ ఎంపిటిసి నిమ్మల శివారెడ్డి హాజరుయ్యారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాల పట్ల పిల్లలకు అవగాహనా ఈ కార్యక్రమం తోడ్పదుతుందని అన్నారు. చదువు, విలువలతో పాటు ప్రతియేటా ఏదొక శాస్త్రీయ దృక్పథంతో కూడిన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్యం చేసేందుకు కృషి చేస్తున్నారాని వాటికీ టీచర్లు, సిబ్బంది సహకారం కూడా ఎనలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి శ్రీ సురకంటి వనమాల- వెంకట్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ కాసారం ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ ఏనుగు మంజుల, నిజాముద్దీన్, రాధ, కావేరి, ఆసన, సునీత, నందిని, కావేరి, లాస్య, రమ్య,గంగోత్రి, అక్షయా, సృజన, లక్ష్మీ,సంజన,సవిత,రచన, స్వాతి,రాజు, పాఠశాల పి ఈ టి అల్లం సాయికిరణ్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి క్రికెట్ టోర్నీలో మోక్షరెడ్డి ప్రతిభ

**తూప్రాన్ జనవరి 9 ప్రజాస్వరం)**

పూర్ణ రాజు గౌడ్ ప్రతినిధి తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పోతురాజు పల్లి వద్ద గల ఒలింపియా స్కూల్ విద్యార్థిని మోక్ష రెడ్డి జాతీయ స్థాయి క్రికెట్ టోర్నీలో ప్రతిభ కనబరిచారు పాఠశాల ప్రిన్సిపల్ యజమాన్యం కోచ్ లు అభినందించారు జనవరి 4 నుండి 6 వరకు ఉత్తరాఖండ్‌లోని రుద్రాపూర్‌లో జరిగిన ఈ టోర్నీలో ఆమె తెలంగాణ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించారు. మోక్షరెడ్డి నాయకత్వంలో తెలంగాణ జట్టు జాతీయ స్థాయిలో మూడో స్థానాన్ని సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారుఈ విజయంతో రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామస్తులు, క్రీడాభిమానులు ఆమెను అభినందనలతో ముంచెత్తారు కోచ్ లు అసిఫ్. మధు లు అభినందనించారు